# పిల్లల ప్రీతి కథలు

'నిజాయితీ మహిమ' ఇంకా కొన్ని కథలు

ఆదూరి హైమవతి

# పిల్లల ప్రీతి కథలు

ఆదూరి హైమవతి

# Delighted stories for children





ఈ కథలన్నీ ఆంధ్రప్రభ చిన్నారిలో ప్రచురితమైనవి.

ఈ కథల్ని ఇలాచదవండి.>>>>

1. నిజాయితీ మహిమ.

2. మనసుంటే మార్గం.

3. మహిళా 'మణిపూస'

4. పరీక్ష.

5. తొలగిన తెర.

6. తల్లి ప్రేమ.

7. బానకు ముక్తి !

8. పెడదారి.

9. సాహసబాలిక.

10. గౌతమ బుద్ధుని ప్రేమ హృదయం

*****************

# 1.నిజాయితీ మహిమ





రాజు, రవి చదువు పూర్తయి, ఉద్యోగంకోసం ఎదురుచూస్తున్నారు. ఇద్దరికీ ఒకే కంపెనీలో ఇంటర్వ్యూకు పిలుపు వచ్చింది. ఆ పట్టణంలోని ఒక ఆంజనేయ స్వామిని అంతా 'ఉద్యోగాల ఉపాసన ఆంజనేయ స్వామి' అని పిలుస్తూ భక్తిగా పూజిస్తారు.

చాలా ప్రసిద్ధిపొందిన ఆ హనుమాన్ ఆలయానికి ఇద్దరూ 'ఉద్యోగం తమకు దక్కా'లని ప్రార్ధించడానికి వెళ్ళారు. ఉద్యోగ ప్రయత్నంలో ఉండేవారంతా ఆఆలయానికి వెళ్ళి, గర్భ గుడి వెనుక గూట్లో ఉన్న ఆంజనేయ ప్రతిమవద్ద వంటరిగా పెద్దగా తమ కోర్కెను విన్న వించుకోడం వాడుక! అలా ఆ గూట్లో ప్రతిమకు విన్నవించుకున్న వారి కంతా ఉద్యోగాలు వచ్చేసినందున ఆ వీరాంజనేయస్వామికి 'ఆ పేరు స్థిరపడిందిట!.

స్నేహితులిద్దరూ ఆలయంలో ప్రవేశించి, అర్చించాక ముందుగా రాజు ఆలయం వెనుకకు వెళ్ళి ఆంజనేయ ప్రతిమకు తన కోర్కెవిన్నవించుకుని వచ్చాక, రవి వెళ్ళి తన విన్నపం మనవిచేసుకుని వచ్చాడు. మరునాడు ఇద్దరూ ఉద్యోగానికై

ఇంటర్వ్యూకుహాజరైనారు. ఆఫీసర్ గారు ఆ ఉద్యోగానికి వచ్చిన వారందరి సర్టిఫికేట్స్ పరిశీలించి అందరిలో ఎక్కువ అర్హత ఉన్న రాజు, రవిలను ఎంపికచేసి "ప్రస్తుతం ఒకే ఖాళీ ఉంది. మీఇద్దరిలో ఒకరికే ఉద్యోగం వస్తుంది. మీరు 'ఉద్యోగాల ఉపాసన ఆంజనేయ స్వామి'ని ప్రార్థించే వచ్చి ఉంటారను కుంటాను. మీరు ఏమని ప్రార్థించారో ఈ పేపర్లో వ్రాసిఇవ్వండి" అని వారిద్దరికీ చెరో తెల్లకాయితం ఇచ్చారు. వారిద్దరూ తాము ఆంజనేయునికి విన్నవించుకున్న కోర్కెను వ్రాసి ఇచ్చారు.

ఆఫీసర్ అవి చదివి.."భళీ! బావుంది. సరే నేను నా మనస్సు మార్చుకుంటు న్నాను. మీఇద్దరికీ ఉద్యోగాలు ఇవ్వదలచాను" అని చెప్పి టైపిస్టును పిలిచి, "వీరిద్దరికీ అపాయింట్మెంట్ ఆర్డర్స్ టైప్ చేసి ఇచ్చి, ఈరోజే చేర్చు కోండి" అని చెప్పారు. ఇద్దరికీ ఆశ్చర్యమేసింది, ఒకే ఉద్యోగం ఉందని చెప్పిన ఆఫీసర్ ఇద్దరికీ ఉద్యోగం ఇవ్వడంలోని ఆయన ఆంతర్యం వారికి అర్థంకాలేదు.

వారిద్దరూ ఏమని హనుమతుని ప్రార్థించారో ఊహించగలరా! పిల్లలూ!

రాజు "హనుమంతా! రవి నాకంటే ప్రజ్ఞావంతుడు, కానీనాకు ఉద్యోగం వెంటనే అవసరం, మాతండ్రి రిటైరయ్యారు, చెల్లి పెళ్ళి చెయ్యాలి, అమ్మ ఆరోగ్యం ఏమీ బాలేదు,వైద్యంచేయిం చాలి, రవి నాప్రాణమిత్రుడే ! కానీ అతని కంటే ముందుగా నాకు ఉద్యోగం అవసరమని నీకూ తెల్సు! రవికి బాధ్యతలు నాకంటే తక్కువ, కనుక ఒకే ఉద్యోగం ఉంటే నాకే తప్పక ఇప్పించు. ఇది స్వార్థంకాదు, మిత్ర ద్రోహమూ కాదు. నా బాధ్యతలు నిర్వహించుకునే అవకాశం ఇప్పించమనే విన్నపం." అని ప్రార్థించాడు.

రవి "స్వామీ! ఇద్దరం ఉద్యోగానికై హాజరవుతున్నాం, కానీ రాజుకు నాకంటే ముందు ఉద్యోగం అవసరం, ఒకే ఉద్యోగం ఉంటే ముందుగా రాజుకే ఇప్పించు, ఇది నావిన్నపం." అని ప్రార్ధించాడు. ఐతే అధికారి వ్రాసి ఇవ్వమని కోరగా, ఇద్దరూ నిజాయితీగా, తాము ఆంజనేయ స్వామిని కోరిన కోర్కెలనే వ్రాశారు, ఆఫీసర్ గారువారి నిజాయితీకి మెచ్చు కుని,అలాంటి నిజాయితీపరులే తనకు అవసరమని భావించిఇద్దరికీఉద్యోగాలుఇచ్చారు.

నీతి---నిజాయితీ మహిమ చాలా గొప్పదిమరి!



# 2. మనసుంటే మార్గం



చిన్నారులూ! హనుమంతుడు అఖండ రామ భక్తుడు. ఆయన రోమ రోమానా రామ నామం వినిపిస్తుంటుందిట! అంటే నిరంతరం నిద్రలో సైత రామ నామాన్ని ఏమారక స్మరిస్తుంటాడన్నమాట హనుమ.

రాముని ఒక్కనిముషమైనా వదలి ఉండలేడు హనుమ. శ్రీరాముడు అరణ్య వాసం పూర్తయ్యాక అయోధ్య చేరి పట్టాభిషిక్తుడౌతాడు. ఆ పట్టాభిషేకానికి సుగ్రీవుడుతన సర్వసైన్యంతో వచ్చి సంతోషంగా కొద్దిరోజులు గడిపి తిరిగి కిష్కింధకు వెళుతూ, హనుమను కూడా రమ్మంటాడు. తాను మరి కొంతకాలం రాముని సేవ చేసుకుని వస్తానని చెప్పి, వారిని సాగనంపుతాడు హనుమ.

ఎంతోకాలంగా అరణ్యాలలో సంచరించిన అన్నగారికి సకల సౌకర్యాలూ సమకూర్చాలని అనుకుంటారు ఆయన తమ్ముళ్ళంతా. లక్ష్మణ, భరత, శతృఘ్నులు రామునికి చేసే సేవలన్నీ ఒక పట్టిక రాసుకుంటారు. అవన్నీ ముగ్గురూ పంచుకుని రాముని వద్దకు పంపి అనుమతి కూడా పొందుతారు.

స్నానం చేసేప్పుడు అవసరమైనవన్నీ అందించడం, స్నానానంతరం ధరించే దుస్తులు ఎంపికచేసి అందించడం, విసనకర్ర పట్టుకుని గాలి వీచడం, పాదాలు వత్తడం, భోజన సమయంలో దగ్గరుండి అన్నీ చూడటం మొత్తం రామునికి చేసే పనులన్నీ ఉదయం నుండీ రాత్రివరకూ ముగ్గురూ పంచుకుంటారు.

హనుమకు ఏ సేవా మిగలదు. హనుమ వారి ముగ్గురితో "నాకు ఏసేవా మిగల్చ కుండా చేశారే?" అని అడగ్గా, వారు "హనుమా! ఈ పట్టికలో లేని సేవ ఏదైనా ఉంటే దానిని నీవు చేసుకోవచ్చు" అంటారు ముక్తకంఠంతో. హనుమ తీవ్రంగా ఆలోచించి, ఒక్క గెంతువేసి "ఆ! దొరికింది రామ ప్రభువు ఆవలిస్తే 'చిటికె' వేసే సేవ నేను తీసుకుంటే మీకేమీ అభ్యంతరం లేదుగా?" అంటాడు. వారు నవ్వుకుని "మాకేమీ అభ్యంతరం లేదు" అంటారు.

ఐతే ఆక్షణం నుండీ హనుమ రాముని వీడక నీడవలె వెంట ఉండసాగాడు. రాముని తమ్ములు ముగ్గురూ " హనుమా! నీవు ఇలా నిరంతరం రామ ప్రభువును అంటి పెట్టుకుని ఉంటే మేము మా సేవలెలా చేసుకుంటాం? నీ సేవ అవకాశం వచ్చినపుడు చేసుకో, నియమ భంగం చేయకు" అంటారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Pillala+Preeti+Kathalu](http://kinige.com/book/Pillala+Preeti+Kathalu)**

* * *